మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 185 | శనివారం 03 - 01 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## సమస్యల పరిష్కారానికి చర్యలు



3లో..

## రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

- తడకనపల్లెలో రైతులకు అందజేసి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు 141 గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభలలో రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన 94 వేల 90 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ 2 లో..

## వల్లభనేని వంశీకి హైకోర్టులో తాత్కాలిక ఊరట



2 లో..

## కలుషిత నీటి ఘటన.. 10 మంది మృతి : ఇండోర్ మేయర్



ఇండోర్ జనవరి 2 మన గళం : దేశంలోనే స్వచ్ఛ నగరంగా పేరొందిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కలుషిత తాగునీటి ఘటన తీవ్ర 2 లో..

# పవన్ కళ్యాణ్ వ్యక్తిగత హక్కులను పరిరక్షించాలి

- అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు, స్వరం వినియోగం చట్టవిరుద్ధం
- సోషల్ మీడియా వేదికలపై దుర్వినియోగానికి ఢిల్లీ హైకోర్టు హెచ్చరిక






ఢిల్లీ జనవరి 2 మన గళం : : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత హక్కుల పరిరక్షణకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన వ్యక్తిగత హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని కోర్టు స్పష్టం చేసింది. అభిమానుల పేరుతో కూడా హక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2 లో..

## ప్రతి రోజూ 325 ఎంజీ ఆస్పిరిన్ తీసుకుంటున్న ట్రంప్



న్యూయార్క్ జనవరి 2 , మన గళం : : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ఆరోగ్య పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను 2 లో..

## మరోసారి బహిరంగంగా కనిపించిన కిమ్ కుమార్తె



- తండ్రితో కలిసి కీలక కార్యక్రమాల్లో పాల్గొంటున్న జు యే
- వారసత్వ రాజకీయాలపై ఊహాగానాలకు బలం
- అంతర్జాతీయంగా ఆకర్షిస్తున్న ఉత్తర కొరియా పరిణామాలు

2 లో..

## చంద్రబాబు మౌనంగా ఉండటం సిగ్గుచేటు : వైఎస్ షర్మిల



- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ
- సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు
- 'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి

2 లో..

## శ్రీశైలంలో చిరుత కలకలం..




- ఓ ఇంటి ఆవరణలోకి వచ్చి భయాందోళన

శ్రీశైలం జనవరి 2 ,మన గళం : పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. గురువారం అర్ధరాత్రి సమయంలో ఓ చిరుత శ్రీశైలంలోని పాతాళగంగ మెట్ల ప్రాంతంలో నివాసం ఉంటున్న సత్యనారాయణ అనే వ్యక్తి ఇంటి ఆవరణలోకి చొరబడింది. ఆహారం కోసం ఇంటి ప్రాంగణంలో అటూ ఇటూ తిరుగుతూ కొంతసేపు సంచరించిన చిరుత, ఏమీ దొరకకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది.చిరుత సంచారం ముందే తెలుసుకున్న సత్యనారాయణ అప్రమత్తమై తన ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలు 2 లో..

## ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు..

- విమాన, రైలు సేవలకు తీవ్ర అంతరాయం



న్యూఢిల్లీ జనవరి 2, 2026 మన గళం : దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం ఉదయం దట్టమైన పొగమంచు పూర్తిగా కమ్మేసింది. దీంతో దృశ్యమానత భారీగా పడిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు తీవ్రంగా 2 లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## కలుషిత నీటి ఘటన.. 10 మంది మృతి : ఇండోర్ మేయర్

కలకలం రేపుతోంది. నగరంలోని భగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత నీరు తాగడంతో డయేరియా బారినపడి ఇప్పటివరకు 10 మంది మృతి చెందినట్లు ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ వెల్లడించారు. భగీరథ్‌పుర నుంచి సేకరించిన తాగునీటి నమూనాలను ప్రయోగశాలకు పంపించి పరీక్షలు నిర్వహించగా, నీరు తీవ్రంగా కలుషితమై ఉన్నట్లు నిర్ధారణ అయిందని మేయర్ తెలిపారు. పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడటం వల్ల మురుగు నీరు తాగునీటిలో కలిసినట్లు మున్సిపల్ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటనలో సుమారు 100 మందికిపైగా స్థానికులు అనారోగ్యానికి గురయ్యారని, వారిని ఆస్పత్రుల్లో చేర్చి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ఆ ప్రాంతంలో తాగునీటి సరఫరాను నిలిపివేసి, ప్రత్యామ్నాయంగా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. కలుషిత నీటి ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపడతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ హామీ ఇచ్చింది.

## ప్రతి రోజూ 325 ఎంజీ ఆస్పిరిన్ తీసుకుంటున్న ట్రంప్

ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, వైద్యులు సూచించిన మోతాదుకన్నా ఎక్కువగా ప్రతి రోజూ 325 ఎంజీ ఆస్పిరిన్ మందు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సాధారణంగా రోజుకు 81 ఎంజీ మోతాదు సరిపోతుందని వైద్యులు చెప్పినా, తాను ఎక్కువ మోతాదే తీసుకుంటున్నానని తెలిపారు. రక్తం పలుచగా ఉండేందుకు ఆస్పిరిన్ ఉపయోగపడుతుందని, గుండెలో రక్తం గడ్డకట్టడం తనకు ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే ఈ మందు వల్ల శరీరంపై చిన్న గాయాలు త్వరగా పడుతున్నాయని, వాటిని కనిపించకుండా ఉంచేందుకు మేకప్ ఉపయోగిస్తున్నానని కూడా చెప్పారు. తన వయస్సు ప్రస్తుతం 79 ఏళ్లు అని పేర్కొన్న ట్రంప్, అమెరికా చరిత్రలోనే అత్యంత వృద్ధ అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని తెలిపారు. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం తనకు బోరింగ్‌గా అనిపిస్తుందని, అందుకే వ్యాయామానికి దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. గతంలో తాను ఎంఆర్‌ఐ స్కాన్ చేయించుకున్నట్లు చెప్పానని, అయితే వాస్తవానికి గత అక్టోబర్‌లో సీటీ స్కాన్ మాత్రమే చేయించుకున్నానని ట్రంప్ స్పష్టత ఇచ్చారు. కొన్ని సమావేశాల్లో నిద్ర మత్తు, వినికిడి సమస్యలు ఎదురవుతున్నాయన్న విమర్శల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## మరోసారి బహిరంగంగా కనిపించిన కిమ్ కుమార్తె

ప్యాంగ్యాంగ్ జనవరి 2, 2026 మన గళం : ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ కుమార్తె కిమ్ జు యే మరోసారి బహిరంగంగా కనిపించారు. గత మూడేళ్లుగా తండ్రితో కలిసి కీలక ప్రభుత్వ కార్యక్రమాలు, స్మారక వేడుకల్లో పాల్గొంటూ ఆమె దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మీడియా దృష్టిని కూడా ఆకర్షిస్తున్నారు. ఇటీవలి కాలంలో జు యేకు దేశంలో ప్రాధాన్యత పెరుగుతున్నట్టు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కిమ్ జు యే తన తల్లిదండ్రులతో కలిసి దేశ మాజీ నాయకుల స్మారక ప్రదేశమైన కుమ్‌సుసన్ స్మారకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్తర కొరియా మాజీ నేతలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ అధికారులు హాజరుకావడం విశేషం. దీనికి సంబంధించిన చిత్రాలు, దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి. కిమ్ జోంగ్ ఉన్‌కు 2009లో రి సోల్ జుతో వివాహం కాగా, వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే, వారిలో కిమ్ జు యే గురించి మాత్రమే అధికారికంగా బయట ప్రపంచానికి తెలిసింది. 2022లో తొలిసారి ఆమెను తండ్రి ప్రపంచానికి పరిచయం చేశారు. అప్పటి నుంచి పలు అధికారిక కార్యక్రమాల్లో ఆమె తరచుగా కనిపిస్తున్నారు. గత ఏడాది చైనా పర్యటనలో కూడా ఆమె పాల్గొనడం, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల్లో కనిపించడం వల్ల, ఉత్తర కొరియా భవిష్యత్తు రాజకీయాల్లో ఆమెకు కీలక పాత్ర ఉండవచ్చన్న ఊహాగానాలు మరింత బలపడుతున్నాయి.

## ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు..

ప్రభావితమయ్యాయి. విజిబిలిటీ తగ్గిపోవడంతో పలు విమానాలను రద్దు చేయగా, మరికొన్నింటిని ఆలస్యంగా నడిపించారు. కొన్ని విమానాలను ప్రత్యామ్నాయ విమానాశ్రయాలకు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. పొగమంచు పరిస్థితులు తీవ్రమవడంతో పలు విమాన సంస్థలు ప్రయాణికులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశాయి. విమానాలు రద్దైన ప్రయాణికులు ఆన్‌లైన్ ద్వారా మళ్లీ బుకింగ్ చేసుకోవచ్చని, అవసరమైతే రుసుము వాపసు పొందవచ్చని స్పష్టం చేశాయి. ఇదే సమయంలో రైలు రాకపోకలు కూడా ప్రభావితమయ్యాయి. అనేక రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత మరింత క్షీణించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం శుక్రవారం ఉదయం నగరంలో గాలి నాణ్యత సూచిక 386గా నమోదైంది. నగరంలోని 26 గాలి పర్యవేక్షణ కేంద్రాల్లో గాలి నాణ్యత అత్యంత దారుణ స్థాయిలో ఉన్నట్లు వెల్లడైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 423గా నమోదై పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పొగమంచుతో పాటు కాలుష్యం పెరగడంతో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకోవాలని రైతులకు సూచించారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలో యజమాని పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, సామాజిక హోదా, ఫోటో తదితర వివరాలు అన్ని ఉంటాయన్నారు. అదేవిధంగా క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే సంబంధిత పొలం వివరాలు అని వస్తాయన్నారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ రైతులను కోరారు. యూరియా, పురుగు మందులు, ఎరువులు ఎక్కువగా వాడడం ద్వారా ఆరోగ్యం మీద ఎక్కువ ప్రభావం చూపిస్తాయని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. ప్రజలు సంపాదించుకున్న ఆస్తులలో ఏ నాయకుని ఫోటో లేకుండా రాజముద్ర ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రీ సర్వే సమస్యలు ఉన్నవాటిని సరిచేసే విధంగా రీ సర్వే చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే కల్లూరు మండలంలోని 5 గ్రామాలలో పూర్తయిన రీ సర్వే గ్రామాల్లో నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అంతట 3 వేల 216 పాస్ పుస్తకాలను, తడకనపల్లె గ్రామంలో 1138 నూతన పాస్ పుస్తకాలను జనవరి 2 నుండి 9 వ తేది వరకు పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను జమ చేయడం జరిగిందన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. అదే విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో భాగంగా అని రకాల పెన్షన్లను కూడా పెంచడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ కింద టీచర్ల పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్తే, అంత మందికీ నిధులను జమ చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గతంలో దేశంలో పంచాయతీ రాజ్ శాఖ 25 వ స్థానంలో ఉండేదని, ప్రస్తుతం నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. తడకనపల్లెలో ఉన్న చెరువును నీటితో నింపి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో పశువుల వసతి గృహం ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, సగర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, తడకనపల్లె సర్పంచ్ సహేరాబీ, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబీ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీకి హైకోర్టులో తాత్కాలిక ఊరట

అమరావతి జనవరి 2 మన గళం : : వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. బెజవాడ మాచవరం పోలీసులు నమోదు చేసిన హత్యాయత్నం కేసులో తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా వంశీని అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను వెకేషన్ బెంచ్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. కేసు వివరాల్లోకి వెళ్తే, నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఈ నెల 17న మాచవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వల్లభనేని వంశీ అనుచరులు తనపై దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదు విషయం వెలుగులోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీ అందుబాటులో లేకుండా పోయారు. ఆయన అజ్ఞాతంలోకి వెళ్లినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇతరులు కూడా కనిపించకపోవడంతో, వారిని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వంశీ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. తనపై నమోదు చేసిన కేసు రాజకీయ ప్రేరణతో కూడినదని, తప్పుడు ఆరోపణలతో కేసు బనాయించారని ఆయన తన వాదనలో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం హైకోర్టు ప్రస్తుతం అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో వంశీకి తాత్కాలిక ఊరట లభించినట్టయింది.

## చంద్రబాబు మౌనంగా ఉండటం సిగ్గుచేటు : వైఎస్ షర్మిల

అమరావతి జనవరి 2 మన గళం, : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుంటే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మౌనంగా ఉండటం దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా తీసుకొచ్చిన కొత్త చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజల పట్ల చేసిన మోసమేనని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొడుతుండటం అత్యంత సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం కీలకంగా నిలిచిందని షర్మిల గుర్తు చేశారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే దేశంలో తొలి ఉపాధి హామీ జాబ్ కార్డు ఆంధ్రప్రదేశ్‌లో జారీ అయిందని చెప్పారు. ఈ పథకం ద్వారా ఏటా దాదాపు ఎనభై లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారిందని వివరించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందున్నా, కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం పేరుతో దీన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం వల్ల రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల ఐదు వందల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని షర్మిల తెలిపారు. ఈ విషయం తెలిసి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అప్పులతో జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం, ఉపాధి హామీ పథకానికి కావాల్సిన నిధులను ఎక్కడి నుంచి తెస్తుందని ప్రశ్నించారు. ఈ చట్టం గోరు చుట్టుపై రోకలి పోటులా మారిందని వ్యాఖ్యానించారు. నిరుద్యోగం అధికంగా ఉన్న రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను కుదించే ప్రయత్నం జరుగుతుంటే, ప్రజలకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని షర్మిల నిలదీశారు. మీరు రాష్ట్ర ముఖ్యమంత్రమా లేక కేంద్ర పాలకుల చేతిలో తోలుబొమ్మనా అని చంద్రబాబును ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీసే ఈ కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను డిమాండ్ చేశారు. పాత ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించేలా కేంద్రాన్ని బేషరతుగా కోరాలని షర్మిల స్పష్టం చేశారు. లేనిపక్షంలో, కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని హెచ్చరించారు. పేదల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చివరి వరకూ పోరాడుతుందని ఆమె తేల్చి చెప్పారు.

## శ్రీశైలంలో చిరుత కలకలం..

ఏర్పాటు చేసుకున్నాడు. ఇదే సమయంలో చిరుత ఇంట్లోకి రావడంతో ఆ దృశ్యాలు కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. సత్యనారాయణ ఇంటి వద్ద చిరుత రావడం ఇది మొదటిసారి కాదని స్థానికులు చెబుతున్నారు. గతంలో కూడా ఒకసారి చిరుత అదే ప్రాంతంలో కనిపించినట్లు సమాచారం. కృష్ణానది తీరానికి సమీపంగా ఉండటంతో పాటు నల్లమల్ల అడవులకు ఆనుకుని ఉండటంతో ఈ ప్రాంతంలో చిరుతల సంచారం ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రస్తుతం పలువురు చిరుతలు సంచరిస్తున్నట్లు అటవీశాఖ అంచనా వేస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రివేళల్లో ఒంటరిగా బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. చిరుత సంచారం ఉన్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యక్తిగత హక్కులను పరిరక్షించాలి

అభిమానుల ఖాతాల ద్వారా ఇతరులు కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నారన్న వాదనను కోర్టు తిరస్కరించింది. పవన్ కళ్యాణ్ వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించే విధంగా ఉన్న కంటెంట్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత సామాజిక మాధ్యమ సంస్థలకు కోర్టు ఆదేశించింది. అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు, స్వరాన్ని ఉపయోగించడం వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడమేనని పేర్కొంది. ఇటీవల కాలంలో సినీ, రాజకీయ ప్రముఖుల ఫొటోలు, పేర్లు, స్వరాలను అనుమతి లేకుండా వినియోగిస్తూ తప్పుడు ప్రచారాలు చేయడం పెరిగిందని కోర్టు గమనించింది. ఇలాంటి చర్యల వల్ల ప్రముఖుల గౌరవం, గోప్యతకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేసింది. పవన్ కళ్యాణ్‌తో పాటు గతంలో పలువురు సినీ ప్రముఖులు కూడా తమ వ్యక్తిగత హక్కుల పరిరక్షణ కోసం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలు భవిష్యత్తులో ఇలాంటి దుర్వినియోగాలకు అడ్డుకట్ట వేయనున్నాయని న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# స్వచ్ఛతలో నగరానికి అగ్రస్థానమే లక్ష్యం

**– స్వచ్ఛ నగర సాధనకు ప్రజల సహకారం అవసరం – నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పారిశుద్ధ్య విభాగ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కమిషనర్ నివాస కార్యాలయంలో 'స్వచ్ఛ సర్వేక్షన్' మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం కమిషనర్ నిర్వహించారు. నగర స్వచ్ఛతను మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు, సిబ్బంది మరింత చురుగ్గా పనిచేయాలని కమిషనర్ సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు, విధివిధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను చైతన్యపరిచే ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. వాల్ పెయింటింగ్స్, మైక్ అనౌన్స్మెంట్లు, వార్డుల మధ్య స్వచ్ఛత పోటీల ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై మరింత అవగాహన పెంచాలని పేర్కొన్నారు. స్వచ్ఛ నగర సాధన అనేది కేవలం నగరపాలక బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామిగా మారినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం, ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారితీస్తాయన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయంగా పనిచేస్తూ కర్నూలును ఆదర్శ స్వచ్ఛ నగరంగా నిలబెడదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్



నాగప్రసాద్, డిఈఈ పవణ్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్లు నాగరాజు, మంజూర్ బాష, స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమ్మతితోనే నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం

మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ మెడికల్ కాలేజీలో మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం అల్యూమినీ ఆధ్వర్యంలో రూ. 50 కోట్లతో నిర్మించ తలపెట్టిన మల్టీ యుటిలిటీ సెంటర్ భవన నిర్మాణం అందరి సమ్మతితోనే చేపట్టడం జరుగుతుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే చిట్టి నర్సమ్మ తెలిపారు. శుక్రవారం తనను కలిసిన ఏపీజీడీఏ నాయకులు, విద్యార్థులతో ఆమె మాట్లాడారు. గత నెల 26వ తేదీన మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో కాలేజీలో జరిగిన సమావేశంలో ఈ విషయంపై చర్చించామన్నారు. గతంలో గ్రౌండ్ లో నిర్మాణం పై ఏర్పడిన వివాదం పరిష్కరించేందుకు గ్రౌండ్ యందు కాకుండా గ్రౌండ్ కు ఇబ్బంది లేకుండా మల్టీ యుటిలిటీ భవన నిర్మాణానికి అందరి సమక్షంతోనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ భవన నిర్మాణం పై ఏపీ జీడీఏ కాలేజీ విద్యార్థుల భవనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని, మల్టీ యుటిలిటీ భవనం ఎవరి నిర్వహణలో ఉంటుందని అడగగా భవనం నిర్వహణ పూర్తిగా కాలేజీ ప్రిన్సిపల్ చేతుల్లోనే ఉంటుందని తెలపడం జరిగింది. ఇప్పటికే ఈ అంశంపై చాలాసార్లు చర్చలు జరిగాయి అని గ్రౌండ్ కు ఇబ్బంది లేకుండా నిర్మాణం అంటేనే మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యం లో అందరూ ఒప్పుకున్నారన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలని ప్రిన్సిపల్ కోరారు. 26వ తేదీ నిర్ణయం తీసుకోగా ఇంతవరకు ఎటువంటి అభ్యంతరాలు రాలేదన్నారు. రాత పూర్వకంగా ఉంటేనే పై అధికారులకు తెలియజేయడానికి అవకాశం ఉంటుందన్నారు.



ఎటువంటి అభ్యంతరం అయినా కారణాలు వివరిస్తూ రాత పూర్వకంగా అందజేయాలని ఆమె తెలిపారు.

# పరిశ్రమల స్థాపనకు అనుమతులను ఇవ్వండి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపీఐఐసీ జెడ్ఎం, పరిశ్రమల శాఖ జీఎం లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎంఓయూ చేసుకున్న పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ఎల్డీఎం కు సూచించారు. అదే విధంగా పీఎంఈజీపీ కింద ఎక్కువ మందికి లబ్ధి కలిగేలా దరఖాస్తులను బ్యాంకులకు పంపించి రుణాలు మంజూరు చేయించాలని పరిశ్రమల శాఖ అధికారి, ఎల్డీఎం లను ఆదేశించారు. ఎమ్ఎస్ఎంఈలకు సంబంధించి అవగాహన కల్పించి, ఎక్కువ మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని చెప్పారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం అశోక్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్రారావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్




ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఐలా చైర్మన్ రామకృష్ణా రెడ్డి , ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పులకుర్తి గ్రామంలో పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం

మన గళం కోడుమూరు తెలుగుదేశం ప్రభుత్వం రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి రైతులకు అండగా ఉంటుందని టిడిపి నాయకులు వై. సురేంద్ర అన్నారు. శుక్రవారం పులకుర్తి గ్రామంలో కేడీసీసీబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇది ప్రభుత్వ రాజముద్ర కలిగి క్యూఆర్ కోడ్ తో ఉంటాయని, క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే భూమి యజమానుల వివరాలు మునుపటి లావాదేవీలు, ఆస్తి వంటి సమాచారం తక్షణమే తెలుస్తుందని టిడిపి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో పరమేష్, బి. వెంకటేశ్వర్లు, ఎం. చిన్న రాముడు, ఎం. చిన్న పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి చర్యలు

**– నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో వివిధ కాలనీలకు చెందిన 34 ఫిర్యాదులను ఆయన విని, సంబంధిత విభాగధికారులతో సమన్వయం చేసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. షరీన్ నగర్, రామాలయం లైన్లో సిసి రహదారి నిర్మించాలని భాను ప్రకాష్ విన్నవించారు. సంతోష్ నగర్ పంచముఖి నగర్ నందు డబ్లూబియం రహదారి నిర్మించాలని బి.అయన్న కోరారు. ఎస్ఏపి క్యాంపు తూర్పు ప్రవేశ మార్గం వద్ద అనధికార స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని కేశవరావు కోరారు. పెద్దపాడు రోడ్డు గీత లక్ష్మి నగర్ నందు వీధి దీపాలు వెలగడం లేదని, చెత్త సేకరించడం లేదని వై.నాగరాజు పేర్కొన్నారు. ప్రకాష్ నగర్ సుంకులమ్మ గుడి వద్ద డ్రైనేజీ బ్లాక్ అయిందని ఇశాక్ అహ్మద్ విన్నవించారు. రాఘవేంద్ర నగర్ నందు పూడికతీత పనులు చేపట్టాలని ధనుంజయ్ విన్నవించారు. విజయ్ లక్ష్మి నగర్ – 2, క్రిష్ణా నగర్ 9/3 వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని రాముడు, సుబ్రహ్మణ్యం కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ, నగరపాలక సంస్థ పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరు ఎప్పటికప్పుడు విభాగాధిపతులు పర్యవేక్షించాలని, చట్టపరిధిలో సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, మంజూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్త స్థాయిలో సేవలు ఉండాలి

**– రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కె.విజయానంద్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. రాజ ముద్ర ఉన్న పాస్ పుస్తకాల పంపిణీ, రైల్వేల ఆర్ఓబిలు, ఆర్యూబిల కు అవసరమైన భూసేకరణ పై జిల్లా కలెక్టర్ లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజముద్ర కలిగిన పాసుపుస్తకాల పంపిణీ తొమ్మిదవ తారీకు వరకు కొనసాగించాలని, అలాగే ప్రతి నెల పాస్ పుస్తకాల పంపిణీ చేసే చర్యలు కొనసాగించి డిసెంబర్ నెల లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాత పాసు పుస్తకాలను వెనక్కు తీసుకోవాలని కూడా ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం జిల్లా ల వారీగా ఆర్ఓబిలు,ఆర్యూబిల మంజూరు చేస్తున్నందున అన్నివిధాల రైల్వే వారికి సహకరించి పనులు జరిపించే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు , దేవాలయాల్లో ప్రసాదం , దర్శన సమస్యలు సర్వే , ఎరువులు , రిజిస్ట్రేషన్ శాఖ , వాహన రిజిస్ట్రేషన్ శాఖలలో సేవలు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సేవల లో పబ్లిక్ పర్సెప్షన్ బాగుండాలని, ప్రజల సంతృప్త స్థాయి లో ప్రభుత్వ సేవలు ఉండాలి అని , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్ త్వరగా చేయించాలని మొదలగు విషయాలు జిల్లాల వారీగా సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్పెషల్ చీఫ్ సెక్రటరీలు సాయి ప్రసాద్, కృష్ణబాబు పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరల్ కమర్ ,డి.ఆర్.ఓ వెంకటనారాయణమ్మ ,ఆర్ అండ్ బి ఎస్ ఈ వేణుగోపాల్ రెడ్డి , రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సత్యనారాయణ , ఎస్సీ ఆర్డబ్ల్యూస్ మనోహర్ ,డి టి సి శాంతకుమారి , దేవాదాయ శాఖ ఏ.సి.సుధాకర్ రెడ్డి ,డి ఏం హెచ్ ఓ భాస్కర్,జి జి హెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డిసి హెచ్ ఎస్ జఫరుల్లా,పి ఆర్ డి ఈ శ్రీనివాసులు , సిపిఓ భారతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి





మన గళండోన్ ప్రతి ఒక్క డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రజలను వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చాలని డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం వి చలపతిరావు, పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోడోన్ ఆర్టీసీ గ్యారేజ్ నందు ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా పట్టణ సిఐ ఇంతియాజ్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రమాదాలు నివారించుటకు డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క డ్రైవరు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు రోడ్డు భద్రత నియమాల్ని కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆర్టీసీ యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారం ధరలు పెరిగాయి.. వెండి ధర తగ్గింది



హైదరాబాద్ జనవరి 2 మనగళం : జనవరి 2 ఉదయం దేశీయ మార్కెట్లో బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర 1,35,220 రూపాయలకు చేరగా, ముంబైలో 1,35,070 రూపాయల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్‌కు 4,310.89 డాలర్ల స్థాయిలో ట్రేడవుతోంది.గత ఏడాది బంగారం ధరలు భారీగా పెరగడంతో పెట్టుబడిదారుల్లో పసిడిపై ఆసక్తి మరింత పెరిగింది. 2025 సంవత్సరంలో బంగారం మొత్తం 73.45 శాతం వృద్ధిని నమోదు చేసింది. ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు, భద్ర పెట్టుబడులపై పెరిగిన డిమాండ్ కారణంగా 2026లో కూడా బంగారానికి బలమైన ధోరణి కొనసాగుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు పరిశీలిస్తే ఢిల్లీలో 22 క్యారెట్ బంగారం 10 గ్రాములు 1,23,960 రూపాయలు కాగా, 24 క్యారెట్ 1,35,220 రూపాయలుగా ఉన్నాయి. ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాల్లో 22 క్యారెట్ ధర 1,23,810 రూపాయలు, 24 క్యారెట్ ధర 1,35,070 రూపాయలుగా నమోదయ్యాయి. అహ్మదాబాద్, భోపాల్ నగరాల్లో 22 క్యారెట్ 1,23,860 రూపాయలు, 24 క్యారెట్ 1,35,120 రూపాయలు కాగా, జైపూర్, లక్నో, చండీగఢ్ నగరాల్లో 22 క్యారెట్ 1,23,960 రూపాయలు, 24 క్యారెట్ 1,35,220 రూపాయలుగా ఉన్నాయి.ఇక వెండి ధర స్వల్పంగా తగ్గింది. జనవరి 2 ఉదయం వెండి కిలో ధర 2,37,900 రూపాయలకు పడిపోయింది. అయితే వార్షికంగా చూస్తే వెండి దాదాపు 164 శాతం వృద్ధిని సాధించి బంగారాన్ని మించిన ప్రదర్శన చూపింది. పరిశ్రమల అవసరాలు, భద్ర పెట్టుబడుల కొనుగోళ్లు, ప్రపంచవ్యాప్తంగా సరఫరా తగ్గుదల వెండి ధరలకు ప్రధాన బలంగా మారుతున్నాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.

## కేంద్రం సంచలన నిర్ణయం..

న్యూఢిల్లీ జనవరి 1 మనగళం : కొత్త ఏడాది సందర్భంగా ఫాస్టాగ్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఉపశమనం కల్పించింది. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి లైట్ మోటార్ వాహనాలకు వర్తించే ఫాస్టాగ్ విషయంలో ఇకపై కేవైవి ప్రక్రియ అవసరం లేదని జాతీయ రహదారి ప్రాధికార సంస్థ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది.ఫాస్టాగ్ యాక్టివేషన్ పూర్తయ్యాక కూడా పదే పదే డాక్యుమెంట్ల ధృవీకరణ, బ్యాంకుల ఫాలోఅప్ కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా వ్యక్తిగత వాహనదారులు చాలా కాలంగా ఈ ప్రక్రియపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో లైట్ మోటార్ వాహనాల విభాగానికి కేవైవి నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రాధికార సంస్థ నిర్ణయించింది.ఫాస్టాగ్ జారీ చేసే ముందు వాహనానికి సంబంధించిన అన్ని వివరాలు సమర్పించి ప్రీ యాక్టివేషన్ పూర్తి చేయడం మాత్రం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. అయితే ఒకసారి ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత మళ్లీ ప్రత్యేకంగా కేవైవి ప్రక్రియ అవసరం ఉండదన్నారు. ఇప్పటికే కార్లకు జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని వెల్లడించారు.అయితే ఫాస్టాగ్ దుర్వినియోగం, వాహనానికి సరిపోని విధంగా వాడటం వంటి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే కేవైవి అవసరం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది వాహనదారులకు గణనీయమైన ఊరట లభించిందని చెప్పవచ్చు.

## గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ పోరాటాలు



మన గళం కోడుమూరు: భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ)శత వార్షికోత్సవ వేడుకలను వర్కూర్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సీపీఐ పతకాన్ని సీనియర్ నాయకులు బుడతయ్య రాముడు ఆవిష్కరించారు. పేద ప్రజలకు పూర్తి స్థాయిలో సమస్యలు లేకుండా చేయడమే ఎర్రజెండా లక్ష్యమని, అ వైపున ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు నిర్వహించడం సిపిఐ ముందుంటుందన్నారు. చేనేత రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర దేశ ప్రజలందరికి తెలుసనీ, కానీ దేశ స్వాతంత్ర ఉద్యమంలో లేని మతోన్మాద బీజేపీ పార్టీ వారు మాత్రమే దేశ భక్తులు అని,ప్రశ్నించే వారందరిని దేశాద్రోహులుగా చిత్రికరణ చేసే విధంగా చేస్తున్నారని, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, సామాజిక పెన్షన్స్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని, దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కమ్యూనిస్టుల చరిత్ర లేకుండా చేయడానికి విశ్వప్రయత్నం చేస్తుందని దానిని అడ్డుకోవాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు.పోరాటం చేసే వారికీ, ప్రశ్నించే వారికి ఎర్రజెండా ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. శత వార్షికోత్సవ ముగింపు వేడుకలు ఖమ్మంలో 18వ తేదీన జరుగుతున్నాయని, అ సభలో లక్షలాది మందితో జనసమీకరణ పాల్గొంటారని, మండలంలో ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని వాటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శత వార్షికోత్సవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రాజు, పట్టణ కార్యదర్శి శేషు కుమార్,సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు సులోచనమ్మ, గ్రామ శాఖ నాయకులు కొళాయి రాముడు, గౌండ లక్ష్మన్న, గుర్రంబండి రంగన్న, మాల గోవింద్, గౌరప్ప తదితరులు పాల్గొన్నారు

## 10వ వర్ధంతి వేడుకలుఘనంగా నిర్వహించిన సిపిఐ నాయకులు



మన గళండోన్ పట్టణంలోని స్థానిక నక్కీ రామన్న భవనంలో అగ్ర నాయకుడు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏబీ బర్ధన్ గారి 10వ వర్ధంతిని ఘనంగా చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి చీ రంగనాయుడు అతిధిగా హాజరు అయ్యి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ాదీ బర్ధన్ అర్ధేందు భూషణ్ బర్ధన్ ( 1924 సెప్టెంబరు 25 2016 జనవరి లేదా ఎ.బి.బర్ధన్, భారతదేశంలోని ప్రాచీన రాజకీయపార్టీ అయిన భారత కమ్యూనిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారని ఆయన తెలిపారు. సంక్షుభిత సంకీర్ణ రాజకీయాల శకంలో సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పార్టీని సమర్ధవంతంగా నడిపించిన మేధావిలో ఒకరు అని. తర్వాత కార్మిక నేతగా పలు ఉద్యమాలు చేసి ఆ సమయంలో 20 సార్లు అరెస్టయ్యి, నాలుగేళ్లకుపైగా జైలు జీవితం గడిపి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి 1957లో మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నాగ్‌పూర్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొంది. సీపీఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీకి అధ్యక్షునిగా పనిచేసి. 1969 నుండి 1980 సాధారణ ఎన్నికల్లో నాగ్‌పూర్ నుంచి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోవడం జరిగిందని అయన ఈ సందర్బంగా తెలిపారు.1990లో దేశ రాజకీయాల్లో ప్రవేశించి సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై 1996లో యూపీఏ1 సంకీర్ణ ప్రభుత్వంలో సీపీఐ చేరడంలో బర్ధన్ కీలక పాత్ర పోషించారని అయన ఈ సందర్బంగా గుర్తు చేశారు.అప్పటి నుండి సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఇంద్రజిత్ గుప్త హోంమంత్రి కావడంతో, బర్ధన్ ప్రధాన కార్యదర్శి అయ్యి. 2012 మార్చి వరకూ ఆయన ఆ పదవిలోనే కొనసాగుతు, ఆ తర్వాత పార్టీ శ్రేణులకు ఆయన తన విలువైన సూచనలిస్తూ సలహాలు ఇస్తూ వచ్చారని. కాంగ్రెస్, భాజపాయేతర పక్షాలను ఖథర్డ్ ఫ్రంట్ పేరుతో ఒక్క తాటిపైకి తీసుకురావడంలో బర్ధన్ విశేషంగా కృషి చేయడం జరిగిందని,ఢిల్లీలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో నివసిస్తుాదీ బర్ధన్ కి మెదడు నాడిలో పూడిక కారణంగా పక్షవాత బ్రెయిన్ స్ట్రోక్ కు గురవటంతో ఆయనను జి.బి.పంత్ ఆస్పత్రిలో చేర్చారని అప్పటి నుంచి కోమాలో ఉన్న బర్ధన్‌కు చికిత్స అందిస్తు.ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారి 2016 జనవరి 2 రాత్రి 8:20 గంటలకు మరణించడం చాలా బాధాకరమని ఆయన అన్నారు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య మాట్లాడుతు ాదీ బర్ధన్ ఢిల్లీలో బిజెపికి వ్యతరేమైన అన్ని పార్టీలను ఎక్కతాటిపైకి తెచ్చిన రాజకీయాలలో కీలక పాత్ర పోసించిన మహా మేధావి ాదీ బర్ధన్ గారని, ఆయన ఈరోజు మన మద్యలేకపోవడం చాలా బాధాకరమని అయన అన్నారు,ాదీ బర్ధన్ లేని లోటు వామపక్ష పార్టీలకు తీరని లోటని, వామ పక్ష పార్టీలను అక్కతాటిపైన నడిపించిన గొప్ప నాయకుడని ఈ సందర్బంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణ,ాఖజ మండల కార్యదర్శి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో ఆదోని జిల్లా కోసం కొనసాగుతున్న రిలే దీక్షలు

**– దీక్షలకు మహారాష్ట్ర వాసుల మద్దతు.**



( ఆలూరు మనగళం ):ఆదోని జిల్లా సాధన కోసం ఆలూరు జె ఏ సి ఆధ్వర్యంలో సాగిస్తున్న రిలే దీక్షలు శుక్రవారం 22 వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక పాత బస్టాండ్ లో దీక్షలో మొలగవల్లి గ్రామ రైతులు శ్రీరాములు, ఐ కాంత్, రవి శర్మ, జలంధర్, భాస్కర్, తిక్కన, గురుస్వామి, తోక రామాంజినేయులు, గిడ్డయ్య, రవి కుమార్,బ్రహ్మయ్య దీక్షల్లో కూర్చున్నారు. వీరికి మహారాష్ట్ర కు చెందిన రమాదేవి, యోగేష్ లు,జె ఏ సి నాయకులు భూపేష్, కత్తి రామాంజినేయులు, ఎల్లప్ప, చంద్రకాంత్ రెడ్డి, పూల రామాంజనేయులు,సిపిఐ రామాంజినేయులు సంఘీభావం ప్రకటించారు. ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు పోరాటం ఆపేది లేదని చెప్పారు తేల్చి చెప్పారు.

## రైతులకు రాజముద్ర ఉన్న కొత్త పట్టాదార్ పాసుపుస్తకాలు...

**– టిడిపి కన్వీనర్ చేతుల మీదుగా రైతులకు కొత్త పాస్ పుస్తకాలు.....**





జనవరి నందవరం 2 మనగళం న్యూస్ నందవరం మండల పరిధిలోని స్థానిక మాచాపురం గ్రామంలో రెవెన్యూ ఆధ్వర్యంలో రీ సర్వే డిటి మహేష్ మరియు మండల కన్వీనర్ కాసింవాలి మాట్లాడుతూ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తమ సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాల పై జగన్ ఫోటో వద్దన్న రైతుల కోరిక మేరకు, ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. గతంలో పట్టాదారు పాసుపుస్తకం పైనే కాకుండా, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రూ.700 కోట్ల ప్రజా ధనంతో తన ఫోటో వేసుకున్న సంగతి తెలిసిందే పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత పుస్తకాల స్థానంలో రాజముద్రతో కూడి న పట్టాదార్ పాసుపుస్తకాలను ఇవ్వనున్నట్లు 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రకటించారు. ఈ మేరకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రీసర్వే జరిగిన 10 గ్రామాలు రి సర్వే అందులో కొత్త పాస్ పుస్తకాలు 5602 పాత పుస్తకాలను తొలగించి కొత్త పాస్ పుస్తకాలు 5602 రైతులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు సూపర్ సిక్స్ పథకాలు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం ఎన్టీఆర్ పింఛన్లు స్త్రీలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకులు బడేసాబ్ వలి పేట టిడిపి గ్రామ అధ్యక్షుడు సామెల్ మాచపురం టిడిపి అధ్యక్షులు రంజాన్ మాజీ అధ్యక్షుడు వెంకట్రాముడు మా భాష మరియు గ్రామ టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## నిజం కోసం నిలబడే కలం..

అంతర్జాతీయ జర్నలిస్టుల దినం అనేది ఒక వృత్తికి సంబంధించిన క్యాలెండర్ తేదీ మాత్రమే కాదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ గుండెల్లో మోగే హెచ్చరిక గంట. సమాజానికి నిజం తెలియజేయాల్సిన బాధ్యత ఎవరిది? అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం ఎవరిది? ప్రజల బాధలు, ఆశలు, కోపం, నిరాశలను అక్షరాలుగా మలిచే శక్తి ఎవరిది? ఈ ప్రశ్నలన్నిటికీ ఒకే సమాధానం జర్నలిజం. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టుల పాత్రపై, మీడియా స్వేచ్ఛపై, సమాచార హక్కుపై చర్చలు జరుగుతాయి. కానీ ఆ చర్చలు ఒక్క రోజుతో ముగిసిపోతే ప్రయోజనం ఉండదు. జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి.జర్నలిజం అంటే వార్త చెప్పడం మాత్రమే కాదు. అది ఒక నైతిక బాధ్యత. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం, అణగారిన వర్గాల గొంతుకగా నిలబడడం, అధికార వ్యవస్థలను జవాబుదారీగా నిలబెట్టడం జర్నలిజం అసలైన లక్ష్యం. ఒక వార్త వెనుక ఎన్నో గంటల పరిశోధన, ధృవీకరణ, ఆలోచన, ఆత్మవిమర్శ ఉంటుంది. నిజం చెప్పడం సులభం కాదు. నిజం చెప్పినందుకు ఉద్యోగాలు పోయిన సందర్భాలు ఉన్నాయి. బెదిరింపులు, దాడులు, కేసులు ఎదుర్కొన్న జర్నలిస్టుల కథలు ప్రపంచమంతటా కనిపిస్తాయి. అయినా నిజం కోసం నిలబడే కలం వెనక్కి తగ్గకూడదన్న ధైర్యమే జర్నలిజం ప్రాణం.ఇటీవలి కాలంలో మీడియా స్వరూపం వేగంగా మారుతోంది. సోషల్ మీడియా విప్లవం సమాచారాన్ని ప్రజల చేతుల్లోకి తెచ్చింది. ఇది ఒక వైపు మంచి పరిణామమే అయినా, మరోవైపు తప్పుడు సమాచారానికి తలుపులు విప్పింది. వాస్తవాల కంటే అభిప్రాయాలు, పరిశోధన కంటే ప్రచారం, నిష్పక్షపాతత్వం కంటే పక్షపాతం పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. వేగమే ప్రమాణంగా మారిన ఈ యుగంలో ముందుగా చెప్పాలన్న ఆత్రుతలో నిజం వెనక్కి నెట్టబడుతోంది. ఈ పరిస్థితుల్లో జర్నలిస్టుల బాధ్యత మరింత పెరిగింది. ప్రతి వార్త వెనుక నిజం ఉందా? ప్రతి శీర్షిక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదా? అన్న ప్రశ్నలను జర్నలిస్టులే ముందుగా తమకు తామే వేసుకోవాల్సిన అవసరం ఉంది.కార్పొరేట్ ప్రభావం, రాజకీయ ఒత్తిళ్లు జర్నలిజాన్ని బంధించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రకటనల ఆదాయంపై ఆధారపడే మీడియా సంస్థలు ప్రశ్నించే ధైర్యాన్ని కోల్పోతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. అధికారానికి అనుకూలంగా వార్తలు రాస్తేనే జీవనం సాగుతుందన్న భావన పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది ప్రమాదకర సంకేతం. ఎందుకంటే మీడియా బలహీనపడితే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ప్రశ్నించని సమాజం నిశ్శబ్దంగా అన్యాయాన్ని అంగీకరించే స్థితికి చేరుతుంది. అందుకే జర్నలిజం స్వతంత్రంగా ఉండటం ప్రజల హక్కు.జర్నలిస్టుల భద్రత కూడా ఈ రోజున ప్రధానంగా చర్చించాల్సిన అంశం. నిజం కోసం నిలబడినందుకు ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల జాబితా చిన్నది కాదు. కొన్ని దేశాల్లో జర్నలిస్టులపై దాడులు సాధారణంగా మారాయి. కేసులు, అరెస్టులు, బెదిరింపులు జర్నలిస్టులను మౌనం వైపు నెట్టే ప్రయత్నాలుగా మారుతున్నాయి. ఇది వ్యక్తిగత సమస్య కాదు. ఇది సమాజం మొత్తం ఎదుర్కొంటున్న ప్రమాదం. ఎందుకంటే జర్నలిస్టు మౌనమైతే ప్రజలకు నిజం చేరదు. ప్రజలకు నిజం చేరకపోతే ప్రజాస్వామ్యం అంధకారంలోకి జారుతుంది.అంతర్జాతీయ జర్నలిస్టుల దినం మనకు మరో ముఖ్యమైన బాధ్యతను గుర్తు చేస్తుంది. ప్రజల పాత్ర. జర్నలిజాన్ని కాపాడేది జర్నలిస్టులు మాత్రమే కాదు. నిజాయితీగల జర్నలిజానికి విలువనిచ్చే ప్రజలే దాని అసలైన బలం. మనం చూసే వార్తలను ప్రశ్నించాలా? మన అభిప్రాయాలకు అనుకూలంగా ఉన్నదే నిజమని భావిస్తున్నామా? లేక వాస్తవాలను అంగీకరించే ధైర్యం మనకు ఉందా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతికినప్పుడే జర్నలిజం బలపడుతుంది.ఈ రోజున జర్నలిస్టులకు అభినందనలు చెప్పడం సరిపోదు. వారి స్వేచ్ఛను, భద్రతను, గౌరవాన్ని కాపాడే విధానాలు అవసరం. నిష్పక్షపాతత్వం, నిజాయితీ, ప్రజల పక్షాన నిలబడే ధైర్యం. ఇవే జర్నలిజం మూల సూత్రాలు. అంతర్జాతీయ జర్నలిస్టుల దినం ఈ సూత్రాలను మరోసారి గుర్తు చేస్తుంది. నిజం ఎప్పటికీ అవసరం. ప్రశ్నించడం ఎప్పటికీ తప్పు కాదు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేది ఆయుధాలు కాదు. నిజం కోసం నిలబడే ఒక కలం.అంతర్జాతీయ జర్నలిస్టుల దినం అనేది ఒక వృత్తికి సంబంధించిన క్యాలెండర్ తేదీ మాత్రమే కాదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ గుండెల్లో మోగే హెచ్చరిక గంట. సమాజానికి నిజం తెలియజేయాల్సిన బాధ్యత ఎవరిది? అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం ఎవరిది? ప్రజల బాధలు, ఆశలు, కోపం, నిరాశలను అక్షరాలుగా మలిచే శక్తి ఎవరిది? ఈ ప్రశ్నలన్నిటికీ ఒకే సమాధానం జర్నలిజం. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టుల పాత్రపై, మీడియా స్వేచ్ఛపై, సమాచార హక్కుపై చర్చలు జరుగుతాయి. కానీ ఆ చర్చలు ఒక్క రోజుతో ముగిసిపోతే ప్రయోజనం ఉండదు. జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి.జర్నలిజం అంటే వార్త చెప్పడం మాత్రమే కాదు. అది ఒక నైతిక బాధ్యత. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం, అణగారిన వర్గాల గొంతుకగా నిలబడడం, అధికార వ్యవస్థలను జవాబుదారీగా నిలబెట్టడం జర్నలిజం అసలైన లక్ష్యం. ఒక వార్త వెనుక ఎన్నో గంటల పరిశోధన, ధృవీకరణ, ఆలోచన, ఆత్మవిమర్శ ఉంటుంది. నిజం చెప్పడం సులభం కాదు. నిజం చెప్పినందుకు ఉద్యోగాలు పోయిన సందర్భాలు ఉన్నాయి. బెదిరింపులు, దాడులు, కేసులు ఎదుర్కొన్న జర్నలిస్టుల కథలు ప్రపంచమంతటా కనిపిస్తాయి. అయినా నిజం కోసం నిలబడే కలం వెనక్కి తగ్గకూడదన్న ధైర్యమే జర్నలిజం ప్రాణం.ఇటీవలి కాలంలో మీడియా స్వరూపం వేగంగా మారుతోంది. సోషల్ మీడియా విప్లవం సమాచారాన్ని ప్రజల చేతుల్లోకి తెచ్చింది. ఇది ఒక వైపు మంచి పరిణామమే అయినా, మరోవైపు తప్పుడు సమాచారానికి తలుపులు విప్పింది. వాస్తవాల కంటే అభిప్రాయాలు, పరిశోధన కంటే ప్రచారం, నిష్పక్షపాతత్వం కంటే పక్షపాతం పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. వేగమే ప్రమాణంగా మారిన ఈ యుగంలో ముందుగా చెప్పాలన్న ఆత్రుతలో నిజం వెనక్కి నెట్టబడుతోంది. ఈ పరిస్థితుల్లో జర్నలిస్టుల బాధ్యత మరింత పెరిగింది. ప్రతి వార్త వెనుక నిజం ఉందా? ప్రతి శీర్షిక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదా? అన్న ప్రశ్నలను జర్నలిస్టులే ముందుగా తమకు తామే వేసుకోవాల్సిన అవసరం ఉంది.కార్పొరేట్ ప్రభావం, రాజకీయ ఒత్తిళ్లు జర్నలిజాన్ని బంధించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రకటనల ఆదాయంపై ఆధారపడే మీడియా సంస్థలు ప్రశ్నించే ధైర్యాన్ని కోల్పోతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. అధికారానికి అనుకూలంగా వార్తలు రాస్తేనే జీవనం సాగుతుందన్న భావన పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది ప్రమాదకర సంకేతం. ఎందుకంటే మీడియా బలహీనపడితే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ప్రశ్నించని సమాజం నిశ్శబ్దంగా అన్యాయాన్ని అంగీకరించే స్థితికి చేరుతుంది. అందుకే జర్నలిజం స్వతంత్రంగా ఉండటం ప్రజల హక్కు.జర్నలిస్టుల భద్రత కూడా ఈ రోజున ప్రధానంగా చర్చించాల్సిన అంశం. నిజం కోసం నిలబడినందుకు ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల జాబితా చిన్నది కాదు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే కోట్ల






మన గళంబేతంచెర్ల మండలంలోని గొర్లగుట్ట మరియు అంబాపురం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని, ప్రతి పల్లెను సౌకర్యవంతంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పల్లె పండుగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రహదారులు, కాలువలు, డ్రైనేజీ, పారిశుధ్య పనులు, మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని చెప్పారు.ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టి, ప్రజలకు ఉపయోగపడేలా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# బయో రిసోర్స్ సెంటర్ల పాత్ర కీలకం

**– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, కల్లూరు : సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో బయో రిసోర్స్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో సహజ వ్యవసాయం జాతీయ మిషన్ సహకారంతో ఏర్పాటు చేసిన బయో రిసోర్స్ సెంటర్ ను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం జాతీయ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో సహజ వ్యవసాయ విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా జీవామృతం, ఘనజీవామృతం, దశపర్ణి కషాయం వంటి సహజ ఎరువులను స్థానికంగా తయారు చేసి అందిస్తాయని తెలిపారు. సహజ వ్యవసాయం ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు దీర్ఘకాలిక లాభాలు చేకూర్చే విధంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ బయో రిసోర్స్ సెంటర్ ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందడుగు పడుతుందన్నారు. సహజ వ్యవసాయ విధానాలను అవలంబించి పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, తడకనపల్లె సర్పంచ్ సహేరాబి, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబి, తదితరులు పాల్గొన్నారు.

# జాతర లో జాగ్రత్త... దొంగలొస్తున్నారు !

మనగళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణం లో ఈ నెల ఐదవ తేదీ శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి జాతర ప్రారంభం కానుందని టీడీపీ మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. నెలరోజుల పాటు జాతర సాగనుందన్నారు. వందల సంవత్సరాల నుండి లక్షల మంది జాతరలో కలిసినా ప్రశాంతంగా దొంగల భయం, వేధింపులు లేకుండా జాతర సాగుతోంది కూడా. అయితే గతేడాది ఆరుగురి బంగారు చైన్లను దొంగలు కొట్టేశారు. అంతేకాకుండా ఒక ఖరీదైన ఇన్నోవా క్రిష్టా కారు కూడా ఎత్తుకుపోయారు. ఇది పట్టణ ప్రజలను భయాందోళనకు గురిచేసింది. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఒక్క కేసు రాయలేదు. ఓ బాధితుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా స్థానిక సీఐ తిట్లకు బెదిరింపులకు గురికావాల్సివచ్చింది. బాధితులు నోరుమూసుకుని ఉండాల్సి వచ్చింది. మొత్తానికి దొంగలించబడిన కారును పోలీసులు విజయవంతంగా మహర్షరాష్ట్ర దొంగలనుండి తిరిగి తెచ్చారు. అదేవిధంగా మీడియా ఎదుట ప్రచారం చేసుకొన్నారు. బంగారు చైన్లు దొంగతనంచేసినవారు కారు దొంగలు ఒక్కటేనని అనుమానాలు లేకపోలేదు. ఈ విషయం లో లక్షలు చేతులు మారినట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణల నిజానిజాలను విచారణ చేయాలని పోలీస్ ఉన్నతాధికారులకు విన్నవించినా ఇంతవరకు చర్యలు లేవు. ఆరు బంగారు చైన్ల దొంగతనంపై పోలీసులు కనీస చర్యలు లేవు. అదే మహారాష్ట్ర దొంగలు ఈ జాతరలో మళ్ళీ వచ్చే అవకాశం లేకపోలేదు. జాతరకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. బంగారు చైన్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

# ప్రముఖ టీడీపీ సీనియర్ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

మన గళండోన్ పట్టణంలో ఈరోజు శుక్రవారం గుమ్మకొండ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ అనారోగ్యంతో ఉన్న బొమ్మిరెడ్డి భోగేశ్వర్ రెడ్డిని నెహ్రు నగర్ లో నివాసం ఉంటున్న వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరియు క్రిష్ణగిరి మండలం చిట్యాల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గ్రామ సర్పంచ్ రాజును అనారోగ్యంతో ఉండడంతో వారినికూడా పరామర్శించారు.అనంతరం వారి యొక్క కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కోట్ల కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓం ప్రకాష్, గుమ్మకొండ గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## టౌన్ బ్యాంకు సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర రెడ్డి

మనగళం: ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు మరియు బ్యాంక్ సిబ్బంది సమక్షంలో బ్యాంకుకు సంబంధించిన నూతన "క్యాలెండర్" ను ఎమ్మిగనూరు శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారు తమ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి గారు మాట్లాడుతూ, సహకార బ్యాంకులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని, సభ్యులకు మెరుగైన సేవలు అందించడంలో ఎమ్మిగనూరు టౌన్ బ్యాంక్ ముందుండటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్, సి ఈ ఓ, డైరెక్టర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎంబి మహేష్, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కే. మిన్నప్ప, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు రాజముద్ర ఉన్న కొత్త పట్టాదార్ పాసుపుస్తకాలు...

**- నందవరం టీడీపీ కన్వీనర్ ఖాసీంవాలి**



జనవరి నందవరం 2 మనగళం న్యూస్ రైతులకు రాజముద్ర ఉన్న కొత్త పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీకి కూటమి ప్రభుత్వం రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు నందవరం టిడిపి కార్యాలయంలో మండల టిడిపి కన్వీనర్ ఖాసీంవాలి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి విజయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి ఈనెల తొమ్మిదో తేదీవరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఈ పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత పుస్తకాల స్థానంలో రాజముద్రతో కూడి న పట్టాదార్ పాసుపుస్తకాలను ఇవ్వనున్నట్లు 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రకటించారు. ఈ మేరకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రీసర్వే జరిగిన గ్రామాలలో 10 గ్రామాలు రి సర్వే అందులో కొత్త పాస పుస్తకాలు 5602 పాత పుస్తకాలను రైతులు పండించడం జరుగుతుందని తెలియజేశారు సూపర్ సూపర్ సెక్స్ పథకాలు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం ఎన్టీఆర్ పింఛన్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు క్లస్టరీ ఇంచార్జి వీరేష్ సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ భీమన్న పేట గ్రామ టిడిపి అధ్యక్షులు సామెల్ మా మాచపురం టిడిపి నాయకులు మా భాష మరియు వివిధ గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 2025 ఇయర్ ఎండ్ డిసెంబర్‌లో జీఎస్టీ ఆదాయం ఎంత వచ్చిందో తెలుసా?




న్యూఢిల్లీ జనవరి 2 మనగళం : డిసెంబర్ 2025లో భారతదేశ మొత్తం జీఎస్టీ వసూళ్లు గత ఏడాదితో పోలిస్తే 6.1 శాతం పెరిగి రూ.1.74 లక్షల కోట్లకు చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, డిసెంబర్ 2024లో రూ.1.64 లక్షల కోట్లుగా ఉన్న జీఎస్టీ ఆదాయం ఈసారి గణనీయంగా పెరిగింది. పన్ను కోతలు, రేట్ల తగ్గింపులు అమలులో ఉన్నప్పటికీ ఆదాయ వృద్ధి కొనసాగడం విశేషంగా మారింది. డిసెంబర్ 2025లో దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ ఆదాయం 1.2 శాతం పెరిగి రూ.1.22 లక్షల కోట్లకు పైగా నమోదైంది. అదే సమయంలో దిగుమతి వస్తువులపై వసూలైన జీఎస్టీ ఆదాయం భారీగా 19.7 శాతం పెరిగి రూ.51,977 కోట్లకు చేరుకుంది. దిగుమతులపై పెరిగిన పన్ను వసూళ్లే మొత్తం ఆదాయ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచాయి. ఈ నెలలో జీఎస్టీ రీఫండ్‌లు కూడా గణనీయంగా పెరిగాయి. డిసెంబర్‌లో రీఫండ్‌లు 31 శాతం పెరిగి రూ.28,980 కోట్లకు చేరుకున్నాయి. రీఫండ్‌లను మినహాయించిన తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ.1.45 లక్షల కోట్లకు పైగా నమోదైంది. ఇది గత ఏడాదితో పోలిస్తే 2.2 శాతం వృద్ధిని సూచిస్తోంది. అయితే సెస్ వసూళ్లు మాత్రం గణనీయంగా తగ్గాయి. డిసెంబర్ 2024లో రూ.12,003 కోట్లుగా ఉన్న సెస్ వసూళ్లు, డిసెంబర్ 2025లో రూ.4,238 కోట్లకు తగ్గాయి. సెప్టెంబర్ 22, 2025 నుంచి దాదాపు 375 వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడంతో అనేక ఉత్పత్తులు చౌకగా మారాయి. దీంతో వినియోగదారులకు లాభం కలగగా, ఆదాయ సేకరణపై మాత్రం కొంత ప్రభావం పడింది. ప్రస్తుతం పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై మాత్రమే అధిక సెస్ వసూలు చేయడం జరుగుతోంది. గతంలో విలాసవంతమైన ఇతర వస్తువులపై కూడా సెస్ ఉండేది. నవంబర్ 2025లో కూడా జీఎస్టీ వసూళ్లు స్వల్పంగా పెరిగాయి. ఆ నెలలో మొత్తం జీఎస్టీ ఆదాయం 0.7 శాతం వృద్ధితో రూ.1.70 లక్షల కోట్లకు చేరుకుంది. రాష్ట్రాల వారీగా చూస్తే హర్యానాలో జీఎస్టీ వసూళ్లు 17 శాతం, అస్సాంలో 18 శాతం, కేరళలో 8 శాతం పెరిగాయి. రాజస్థాన్‌లో 6 శాతం వృద్ధి నమోదు కాగా, గుజరాత్, తమిళనాడులో వరుసగా 1 శాతం, 2 శాతం పెరుగుదల కనిపించింది. మొత్తం మీద 2025 చివర్లో జీఎస్టీ ఆదాయం దేశ ఆర్థిక స్థిరత్వానికి బలమైన సంకేతంగా మారిందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అంతర్జాతీయ మైండ్‌బాడీ వెల్నెస్ డే:

మనగళం : మనసు, శరీరం రెండూ ఒకదానితో ఒకటి గట్టిగా అనుసంధానమై ఉన్నాయన్న సత్యాన్ని ప్రపంచానికి మరోసారి గుర్తు చేసే సందర్భమే అంతర్జాతీయ మైండ్‌బాడీ వెల్నెస్ డే. ఆధునిక జీవనశైలి మన శరీరాన్ని మాత్రమే కాదు, మన మనసును కూడా తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది. పని ఒత్తిడి, ఆర్థిక భారం, సామాజిక పోటీ, డిజిటల్ వ్యసనాలు ఇవన్నీ కలిసి మనసుశరీరాల మధ్య సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు లేనిదే కాదు, మానసిక ప్రశాంతతతో కూడిన సంపూర్ణ స్థితి అన్న భావనకు ఈ రోజు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారం, వ్యాయామం అవసరమని అందరికీ తెలుసు. కానీ మనసు ఆరోగ్యాన్ని చాలాసార్లు నిర్లక్ష్యం చేస్తాం. నిద్రలేమి, ఆందోళన, ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలు శరీరంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. రక్తపోటు, షుగర్, గుండె సమస్యలు వంటి అనేక వ్యాధుల వెనుక మానసిక ఒత్తిడి ఒక కారణంగా నిలుస్తోంది. అందుకే మైండ్‌బాడీ వెల్నెస్ అనే భావన కేవలం తాత్విక ఆలోచన కాదు. ఇది శాస్త్రీయంగా కూడా నిరూపితమైన జీవన విధానం. యోగ, ధ్యానం, ప్రాణాయామం వంటి పద్ధతులు మనసు శరీరం మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తాయి. రోజుకు కొద్ది నిమిషాలు శ్వాసపై దృష్టి పెట్టడం, నిశ్శబ్దంగా కూర్చొని ఆలోచనలను గమనించడం వల్ల ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. యోగ ద్వారా శరీరం చురుకుగా మారితే, ధ్యానం ద్వారా మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ రెండూ కలిసినప్పుడే నిజమైన ఆరోగ్యం సాధ్యమవుతుంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు మందులతో పాటు జీవనశైలి మార్పులను సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడటం ఇప్పటికీ కొందరికి అసౌకర్యంగా అనిపిస్తుంది. సమస్యను దాచుకోవడం, సహాయం కోరడాన్ని బలహీనతగా భావించడం మన సమాజంలో సాధారణంగా కనిపిస్తుంది. కానీ ఇది ప్రమాదకర ధోరణి. శరీరానికి జబ్బు వస్తే వైద్యుడిని కలిసినట్టే, మనసు బాధపడితే సహాయం తీసుకోవడం సహజం కావాలి. అంతర్జాతీయ మైండ్‌బాడీ వెల్నెస్ డే ఈ అపోహలను తొలగించడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. మానసిక ఆరోగ్యం గురించి తెరవెనుకలేకుండా మాట్లాడాల్సిన అవసరాన్ని ఈ రోజు స్పష్టం చేస్తుంది. డిజిటల్ యుగంలో మనసు శరీర సమతుల్యతను కాపాడుకోవడం మరింత కష్టంగా మారింది. నిరంతరం ఫోన్‌లు, స్క్రీన్‌లు, సమాచారం ప్రవాహం మన మనసును అలసటకు గురిచేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో స్వల్ప విరామాలు, ప్రకృతితో అనుబంధం, కుటుంబంతో గడిపే సమయం మన ఆరోగ్యానికి కీలకం. రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు ఉదయం నడక, సమయానికి భోజనం, సరిపడా నిద్ర, సోషల్ మీడియా వినియోగంపై నియంత్రణ మనసు, శరీరాలపై గొప్ప ప్రభావం చూపుతాయి. ఆరోగ్యమైన వ్యక్తులే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మిస్తారు. మనసు శరీరం మధ్య సమతుల్యతను సాధించినప్పుడే వ్యక్తి సృజనాత్మకంగా ఆలోచించగలడు, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకోగలడు. అందుకే మైండ్ బాడీ వెల్నెస్ అనేది వ్యక్తిగత ప్రయోజనానికి మాత్రమే కాదు, సామాజిక అభివృద్ధికీ అవసరం. ఈ రోజును ఒక గుర్తు చేసే తేదీగా కాకుండా, ఒక జీవన విధానానికి ఆరంభంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ మైండ్‌బాడీ వెల్నెస్ డే మనకు ఇచ్చే సందేశం స్పష్టం శరీరాన్ని పట్టించుకున్నట్టే మనసును కూడా పట్టించుకోవాలి. వేగంగా పరుగులు తీస్తున్న జీవితంలో కొద్దిసేపు ఆగి మనలో మనమేకి తిరిగి చూసుకోవాలి. నిజమైన ఆరోగ్యం బయట కనిపించే బలంలో కాదు, లోపల దాగి ఉన్న ప్రశాంతతలోనే ఉంటుంది.

## రూ.24 వేల ఎస్ఐపీతో రూ.6 కోట్లు సంపాదించాలంటే..

హైదరాబాద్ జనవరి 2 మనగళం : దీర్ఘకాలంలో సంపదను నిర్మించాలంటే క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి విధానం చాలా అవసరం. నెలనెలా ఒకే మొత్తాన్ని పెట్టుబడి పెట్టే ఎస్ఐపీ విధానం ఇందుకు అత్యంత అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా పదవీవిరమణ వంటి పెద్ద ఆర్థిక లక్ష్యాల కోసం ముందుగానే ప్రణాళిక వేసుకుని పెట్టుబడులు కొనసాగిస్తే చిన్న మొత్తాలు కూడా కాలక్రమేణా భారీ సంపదగా మారుతాయి. ఒక వ్యక్తి ప్రతి నెలా రూ.24,000 ఎస్ఐపీగా పెట్టుబడి పెడుతున్నాడని ఊహించుకుందాం. ఈ మొత్తాన్ని ఈక్విటీ ఆధారిత పలు మ్యూచువల్ ఫండ్లలో సమానంగా విభజించి పెట్టుబడి పెడితే, దీర్ఘకాలంలో మంచి వృద్ధి సాధించే అవకాశం ఉంటుంది. సగటున వార్షికంగా 12 శాతం రాబడి వస్తుందని లెక్కిస్తే, నిరంతరంగా 22 సంవత్సరాల పాటు ఇదే ఎస్ఐపీ కొనసాగిస్తే మొత్తం పెట్టుబడి విలువ సుమారు రూ.3 కోట్లకు చేరుతుంది. అయితే ఇంత దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణం ప్రభావం డబ్బు విలువను తగ్గిస్తుంది. అందుకే నిపుణులు స్టెప్ అప్ ఎస్ఐపీని సూచిస్తున్నారు. అంటే ప్రతి ఏడాది ఎస్ఐపీ మొత్తాన్ని 10 శాతం చొప్పున పెంచుకుంటూ పెట్టుబడి కొనసాగించడం. ఉదాహరణకు మొదట నెలకు రూ.24,000తో ప్రారంభించి, వచ్చే ఏడాది నుంచి దాన్ని క్రమంగా పెంచుకుంటూ వెళితే, అదే 22 సంవత్సరాల కాలంలో పెట్టుబడి విలువ సుమారు రూ.6 కోట్లకు చేరే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఆదాయం సంవత్సరానికొకసారి పెరుగుతుండటంతో పాటు ఖర్చులూ పెరుగుతాయి. ఈ పరిస్థితుల్లో ఎస్ఐపీ మొత్తాన్ని కూడా క్రమంగా పెంచుకోవడం వల్ల ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొని నిజమైన సంపదను




నిర్మించుకోవచ్చు. క్రమశిక్షణ, సహనం, దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు కొనసాగిస్తే నెలవారీ చిన్న మొత్తాలతోనే కోట్ల రూపాయల లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుంది.

శనివారం
03 - 01 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## శ్రీ స్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 02.01.2026) సాయంత్రానికి పౌర్ణమి ఘడియలు రానున్న కారణంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించ బడుతోంది. కాగా లక్ష కుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించ బడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మ వార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. చివరగా ఊయలసేవ నిర్వహించ బడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీ స్వామి అమ్మ వార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడుతాయి. పుష్పా లంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారికి పల్లకీ ఉత్సవం





మనగళం : దేవస్థానం ఈ రోజు (02.01.2026) సాయంత్రానికి పౌర్ణమి ఘడియలు రానున్న కారణంగా శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (02.01.2026) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి

## నాలుగు దశాబ్దాల సంగీత ప్రయాణానికి ముగింపు..

న్యూయార్క్ 02 జనవరి 2026 మనగళం : ప్రపంచవ్యాప్తంగా కోట్లాది సంగీతాభిమానులను దాదాపు నాలుగు దశాబ్దాల పాటు అలరించిన ప్రముఖ మ్యూజిక్ టెలివిజన్ ఛానెల్ ఎమ్‌టీవీ తన ఇరవై నాలుగు గంటల సంగీత ప్రసారాలకు శాశ్వతంగా ముగింపు పలికింది. పారామౌంట్ గ్లోబల్ యాజమాన్యంలో ఉన్న ఈ ఛానెల్ డిసెంబర్ 31 నాటికి నిరంతర మ్యూజిక్ టెలికాస్ట్‌ను పూర్తిగా నిలిపివేసింది. దీంతో సంగీత టెలివిజన్ చరిత్రలో ఒక స్వర్ణాధ్యాయం ముగిసినట్లైంది. నూతన సంవత్సరానికి ముందు రోజు జరిగిన చివరి ప్రసారం అభిమానులను తీవ్ర భావోద్వేగానికి గురిచేసింది. 1981 ఆగస్టు 1న ప్రారంభ సమయంలో తొలి మ్యూజిక్ వీడియోగా ప్రసారమైన బగుల్స్ బృందం పాడిన “వీడియో కిల్డ్ ది రేడియో స్టార్” పాటనే చివరి వీడియోగా ప్రసారం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది ఎమ్‌టీవీ ప్రయాణానికి చిహ్నాత్మక ముగింపుగా సంగీతాభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే 2025 నుంచే ఇరవై నాలుగు గంటల మ్యూజిక్ ఛానెల్స్‌ను నిలిపివేస్తామని ప్రకటించిన ఎమ్‌టీవీ, యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఎమ్‌టీవీ మ్యూజిక్, ఎమ్‌టీవీ ఎనభైలు, ఎమ్‌టీవీ తొంభైలు, క్లబ్ ఎమ్‌టీవీ, ఎమ్‌టీవీ లైవ్ వంటి ప్రసిద్ధ ఛానెల్స్‌ను పూర్తిగా ఆఫ్ ఎయిర్ చేసింది. ప్రత్యేకంగా ఎమ్‌టీవీ తొంభైలు చివరి ప్రసారంలో స్పైస్ గర్ల్స్ పాడిన “గుడ్‌బై” పాట వినిపించడం అభిమానులను మరింత కదిలించింది. ప్రస్తుతం ఆ ఛానెల్స్ స్థానంలో కేవలం లోగోలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. అమెరికాలో ఎమ్‌టీవీ మ్యూజిక్ ఛానెల్స్ భవిష్యత్తుపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే సంస్థ అధినేత డేవిడ్ ఎలిసన్ మాట్లాడుతూ, ఎమ్‌టీవీతో పాటు ఇతర కేబుల్ ఛానెల్స్‌ను పునరుజ్జీవింపజేసే దిశగా ఆలోచనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రారంభంలో పూర్తిగా సంగీత వీడియోలకే పరిమితమైన ఎమ్‌టీవీ, కాలక్రమేణా రియాలిటీ కార్యక్రమాలు మరియు వినోద షోల వైపు మళ్లడం కూడా ఈ మార్పులకు ఒక కారణంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌తో పాటు ఆస్ట్రేలియా, పోలాండ్, ఫ్రాన్స్, బ్రెజిల్ వంటి దేశాల్లోనూ ప్రత్యేక మ్యూజిక్ ఎమ్‌టీవీ ఛానెల్స్ మూతపడనున్నట్లు సమాచారం.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో చారిత్రాత్మక ముందడుగు..

ముంబై జనవరి 2 మనగళం : ముంబైఅహ్మదాబాద్ హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో మరో కీలక మైలురాయి నమోదైంది. మహారాష్ట్ర పాల్ఘర్ జిల్లాలో రాష్ట్రంలోనే మొట్టమొదటి పర్వత సొరంగాన్ని విజయవంతంగా ఛేదించారు. ఇది బుల్లెట్ రైలు కారిడార్‌లో మహారాష్ట్రకు సంబంధించిన రెండో ప్రధాన సొరంగ పురోగతిగా నిలిచింది. ఈ విజయం హైస్పీడ్ రైలు ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలక దశను సూచిస్తోంది. విరార్, బోయిసర్ బుల్లెట్ రైలు స్టేషన్ల మధ్య నిర్మిస్తున్న ఈ పర్వత సొరంగం సుమారు 1.5 కిలోమీటర్ల పొడవుతో పాల్ఘర్ జిల్లాలోని అత్యంత పొడవైన సొరంగాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. అంతకుముందు థానే నుంచి బాంద్రా కుర్లా కాంప్లెక్స్ మధ్య సుమారు 5 కిలోమీటర్ల పొడవుతో దేశంలోనే తొలి భూగర్భ హైస్పీడ్ రైలు సొరంగాన్ని 2025 సెప్టెంబర్‌లో పూర్తి చేశారు. ఈ బ్రేక్‌త్రూ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏర్పడిన పరిపాలనా అడ్డంకుల కారణంగా ప్రాజెక్ట్ సుమారు 2.5 సంవత్సరాలు ఆలస్యమైందని తెలిపారు. ప్రస్తుతం పనులు వేగంగా సాగుతున్నాయని, నిర్మాణ దశలోనే 90,000 నుంచి 100,000 మందికి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. బుల్లెట్ రైలు సేవలు ప్రారంభమైతే మరింత పెద్ద స్థాయిలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. మొత్తం 508 కిలోమీటర్ల పొడవున్న ముంబైఅహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్‌లో 27.4 కిలోమీటర్లు సొరంగాలుగా నిర్మిస్తున్నారు. వీటిలో 21 కిలోమీటర్లు భూగర్భ సొరంగాలు కాగా, 6.4 కిలోమీటర్లు భూమిపై ఉన్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 8 పర్వత సొరంగాలను నిర్మిస్తున్నారు. వాటిలో 7 మహారాష్ట్రలో



ఉండగా, ఒకటి గుజరాత్‌లో ఉంది. పూర్తైన ఎమ్‌టి 5 పర్వత సొరంగాన్ని రెండు వైపుల నుంచి తవ్వుతూ సుమారు 18 నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆధునిక డ్రిల్, బ్లాస్ట్ సాంకేతికతతో పాటు భద్రత కోసం షాట్‌క్రీట్, రాక్ బోల్ట్‌లు, లాటిస్ గిర్డర్‌లను ఉపయోగించారు. వెంటిలేషన్, అగ్ని భద్రత, కార్మికుల సురక్షిత కదలికకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్ట్ ద్వారా రోడ్డు రవాణాతో పోలిస్తే కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు సుమారు 95 శాతం వరకు తగ్గుతాయని అంచనా. అలాగే మొత్తం కారిడార్ పొడవునా శబ్ద నియంత్రణ గోడలను ఏర్పాటు చేయనున్నారు. గంటకు 350 కిలోమీటర్ల వేగ సామర్థ్యంతో నడిచే ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ భారత రవాణా రంగంలో చారిత్రాత్మక మార్పుకు నాంది పలుకుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పది నిమిషాల్లో డెలివరీ వెనకున్న రహస్యం ఇదీ : జొమాటో సీఈవో


హైదరాబాద్ జనవరి 02 మనగళం : భద్రతా సమస్యలపై గిగ్ వర్కర్లు చేపట్టిన సమ్మెతో అల్ట్రా ఫాస్ట్ డెలివరీలపై మరోసారి పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. కొత్త సంవత్సరం రోజున ఈ సమ్మె జొమాటో, బ్లింకిట్ వంటి ప్లాట్‌ఫామ్‌ల డెలివరీ సేవలపై పెద్దగా ప్రభావం చూపించకపోయినా, పది నిమిషాల్లో డెలివరీ మోడల్ వల్ల రైడర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారనే వాదనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై జొమాటో సీఈవో దీపిందర్ గోయల్ స్పందించారు. పది నిమిషాల్లో డెలివరీ ఎలా సాధ్యమవుతోందో వివరంగా వెల్లడించారు. డెలివరీ వేగం రైడర్లపై ఒత్తిడి వల్ల కాదని, బలమైన మౌలిక సదుపాయాల వల్లనే సాధ్యమవుతోందని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారుల ఇళ్లకు సమీపంలో ఏర్పాటు చేసిన చిన్న దుకాణాలు, డార్క్ స్టోర్లు ఈ వ్యవస్థకు ప్రధాన బలమని తెలిపారు. డెలివరీ కోసం కస్టమర్‌కు చూపించే టైమర్ రైడర్ యాప్‌లో కనిపించదని, అందువల్ల వేగంగా డ్రైవ్ చేయాల్సిన ఒత్తిడి ఉండదన్నారు. బ్లింకిట్‌లో ఒక ఆర్డర్ ప్యాక్ చేయడానికి సగటున 2.5 నిమిషాల సమయం పడుతుందని, డెలివరీ దూరం సాధారణంగా 2 కిలోమీటర్లలోపే ఉంటుందని చెప్పారు. గంటకు 15 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించినా 8 నిమిషాల్లో గమ్యానికి చేరుకోవచ్చని వివరించారు. డెలివరీ ఆలస్యమైనా ఎలాంటి జరిమానాలు విధించబోమని, అలాగే వేగంగా డెలివరీ చేసినందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా లేవని దీపిందర్ గోయల్ స్పష్టం చేశారు. అందువల్ల డెలివరీ పార్ట్‌నర్లపై అనవసర ఒత్తిడి ఉండదన్నారు. జొమాటోలో పనిచేస్తున్న డెలివరీ పార్ట్‌నర్లందరికీ వైద్య, జీవిత బీమా వంటి భద్రతా సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. గిగ్ వర్కర్ల




సమ్మె కొనసాగుతున్నప్పటికీ, న్యూఇయర్ రోజున జొమాటో, బ్లింకిట్ కలిసి రికార్డు స్థాయిలో 75 లక్షల ఆర్డర్లను విజయవంతంగా డెలివరీ చేసినట్లు వెల్లడించారు.

# జైన్ పరిశ్రమ ప్రారంభానికి ముందడుగు

**– సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






మనగళం, నంద్యాల : జూపాడు బంగ్లా మండలం తంగడంచ గ్రామ పరిధిలో ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించి పరిశ్రమ ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్‌లో జైన్ ఇరిగేషన్ సంస్థ ఉత్పత్తి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ మాట్లాడుతూ సుమారు 623.40 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థలో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల తయారీతో పాటు ఫ్రూట్ జ్యూస్ పరిశ్రమ పనులు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అత్యవసర ప్రాతిపదికన సమకూర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నుండి సుమారు 17 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా 0.155 టీఎంసీ నీటి సరఫరా కోసం అవసరమైన అంచనా వేసిన రూ.15 కోట్లను జైన్ ఇరిగేషన్ సంస్థే భరిస్తుందని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే నందికొట్కూరు నుంచి ఓర్వకల్లు పరిశ్రమల హబ్‌కు వెళ్లే పైప్‌లైన్ ద్వారా నందికొట్కూరు ప్రాంతం నుండి జైన్ పరిశ్రమకు నీటిని డ్రా చేసుకునే అవకాశాలపై సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జైన్ ఇరిగేషన్ పరిశ్రమకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు 133 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల లోపు సంస్థకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ ప్రతాప్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహబూబ్ బాషా, జైన్ ఇరిగేషన్ సంస్థ ప్రతినిధి మౌలాలిలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం సాధిస్తూ పనులను వేగవంతం చేసి, మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# యూరియా కొరత లేదు

మనగళం, కర్నూలు సిటీ : రబీకి ( 2025-26) సంబంధించి జిల్లాలో సాగు చేసే అన్ని పంటలకు అవసరమైన 24,580 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళికలు రూపొందించామని జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 01.10.2025 నాటికి 8510 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభనిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. 01.10.2025 నుండి 31.01.2026 వరకు కర్నూలు జిల్లాకు మొత్తం 19973 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 20061 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది. 1.10.2025 నుండి 02.01.2026 వరకు జిల్లాలో మొత్తం 13292 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయన్నారు. 2.01.2026 నాటి నుండి ఈ నెలాఖరుకు గాను 2650 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం 6769 మెట్రిక్ టన్నుల యూరియాను కో-ఆపరేటివ్ సొసైటీలలో, రైతు సేవ కేంద్రాలలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్, హోల్ సేల్, కంపెనీ గోదాములలో ఎరువును రైతాంగానికి అందుబాటులో ఉంచడమైనదని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదు. దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల ఖర్మాగారాలు ఉత్పత్తి చేయుచున్నవి. అలాగే విదేశాలనుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తి కరంగా ఉన్నాయి. రాబోయే పంట కాలంలో కూడా యూరియా కు ఎటువంటి కొరత రాదని స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించబడి సాంకేతికంగా అభివృద్ధి పరచిన నానో యూరియా, నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తాపై ముద్రించిన ఎం.ఆర్.పి ధరలను చూసుకుని, దాని ప్రకారము పైకము చెల్లించి, తప్పని సరిగా డీలరు నుండి రశీదు పొందాలని సూచించారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఇతర ప్రాంతాలకు మళ్లించినా , అధిక ధరలకు విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల లభ్యతపై సందేహాలు ఉంటే 8341302863 నంబరును సంప్రదించాలని ఆమె సూచించారు.

# రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

**– తడకనపల్లెలో రైతులకు అందజేసి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు 141 గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభలలో రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన 94 వేల 90 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకోవాలని రైతులకు సూచించారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలో యజమాని పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, సామాజిక హోదా, ఫొటో తదితర వివరాలు అన్ని ఉంటాయన్నారు. అదేవిధంగా క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే సంబంధిత పొలం వివరాలు అని వస్తాయన్నారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ రైతులను కోరారు. యూరియా, పురుగు మందులు, ఎరువులు ఎక్కువగా వాడడం ద్వారా ఆరోగ్యం మీద ఎక్కువ ప్రభావం చూపిస్తాయని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు. ప్రజలు సంపాదించుకున్న ఆస్తులలో ఏ నాయకుని ఫొటో లేకుండా రాజముద్ర ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రీ సర్వే సమస్యలు ఉన్నవాటిని సరిచేసే విధంగా రీ సర్వే చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే కల్లూరు మండలంలోని 5 గ్రామాలలో పూర్తయిన రీ సర్వే గ్రామాల్లో నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అంతట 3 వేల 216 పాస్ పుస్తకాలను, తడకనపల్లె గ్రామంలో 1138 నూతన పాస్ పుస్తకాలను జనవరి 2 నుండి 9 వ తేది వరకు పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను జమ చేయడం జరిగిందన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. అదే విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో భాగంగా అని రకాల పెన్షన్లను కూడా పెంచడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ కింద టీచర్ల పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్తే, అంత మందికీ నిధులను జమ చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గతంలో దేశంలో పంచాయతీ రాజ్ శాఖ 25 వ స్థానంలో ఉండేదని, ప్రస్తుతం నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. తడకనపల్లెలో ఉన్న చెరువును నీటితో నింపి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో పశువుల వసతి గృహం ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, సగర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, తడకనపల్లె సర్పంచ్ సహేరాబీ, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబీ తదితరులు పాల్గొన్నారు.

# దీఆప్రూవల్ చేయించుకోండి

**– కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



మనగళం, కర్నూలు సిటీ : కుడా అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపట్టినా, ప్లాట్లు కొన్న వ్యక్తులు వెంటనే కుడా కార్యాలయానికి వచ్చి రుసుము చెల్లించి అప్రూవల్ చేయావచుకోవాలని కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సూచించారు. కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా ) పరిధిలో నాన్ అప్రూవల్ క్రింద ప్లాట్స్ కొన్నవారు, నిర్మాణాలు చేపట్టిన వారు వెంటనే కర్నూలు, కుడా కార్యాలయానికి వచ్చి అప్రూవల్ కోసం కుడా అధికారులను సంప్రదించి వాటికి సంబంధించిన రుసుమును ప్రభుత్వానికి చెల్లించి అప్రూవల్ చేసుకోవాలన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఆయన మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కుడా పరిధిలో నాన్ అప్రూవల్ క్రింద ప్లాట్లు కొన్నవారు ఇప్పటికైనా అప్రమత్తం కావాలని చెప్పారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైతే కుడా అనుమతులు లేకుండా వ్యవహరిస్తే అలాంటి వాటికి నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేయడమేకాక, బ్యాంకు అధికారుల నుండి లోన్ సౌకర్యము లేకుండా చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కర్నూలు, నంద్యాల జిల్లాలలో కుడా పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో కొంతమంది రెసిడెన్సియల్ అనుమతులు పొంది కమర్షియల్, బహుళ అంతస్తులు నిర్మించుకొన్నారని ఆరోపించారు. అలాంటి వారు అప్రూవల్ విషయమై ప్రశ్నిస్తే వారు గ్రామపంచాయితీలో అనుమతులు పొందామంటున్నారు. అయితే గృహనిర్మాణాలకు మాత్రమే గ్రామ పంచాయితీ అనుమతులు వర్తిస్తాయని, వ్యాపార, వాణ్యి సముదాయాలకు, లాడ్జీలకు మాత్రం ఖచ్చితంగా కుడా అప్రూవల్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మంత్రాలయంలో చాలా వరకు హెమ్ రెసిడెన్సీ అనుమతులు పొంది లాడ్జీలు నిర్వహిస్తున్నారని, అలాగే వెల్దుర్తి లో కూడా ఇలాగే నిర్మాణాలు జరిగాయని, ఇవేకాక చాలా చోట్ల ఇలాగే నిర్మాణాలు చేపట్టారన్నారు. ఎక్కడైతే- కుడా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారో అలాంటి వారంతా కూడా యల్.అర్.యస్. చేసుకొని బి.పి. యస్. కింద ప్రభుత్వానికి రుసులు చెల్లించి రెగ్యులరైజేషన్ చేసుకోవాలన్నారు. కుడా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టి కొనసాగించినచో కూల్చివేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కార్యదర్శి, బి.లీలా వెంకట శేషాద్రి శుక్ర వారం కర్నూలు న్యాయ సేవా సదన్ లో పొల్యూషన్ అధికారులు, ఎన్జీవోలతో పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని దుర్భర వర్గాలలో పర్యావరణ చట్టపరమైన అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా లీలా వెంకట శేషాద్రి సూచించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, కార్మికులకు స్వచ్ఛంద సమాజంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు నీటి కాలుష్యం, శబ్ద కాలుష్యం, నేల కాలుష్యం, ఫ్యాక్టరీలో వ్యర్థాల దుర్వినియోగం పై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఎన్జీవోస్ ప్రతినిధులు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కోర్టు ఆవరణలో జడ్జి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ మొక్కలు నాటారు. సమావేశంలో పర్యావరణ ఇంజనీర్ పివి కిషోర్ రెడ్డి, అసిస్టెంట్ పర్యావరణ ఇంజనీర్ వెంకట సాయి కిషోర్, అనలిస్ట్ ఇమ్రాన్, రామకృష్ణ, పవన్, ఎన్జీవో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరాం, న్యాయ వాది బాలాజి తదితరులు పాల్గొన్నారు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.